
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 237 | బుధవారం 18 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి

- కేంద్రమంత్రిని కోరిన లోకేశ్
- " రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక.
- న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది.

## యుద్ధప్రాతిపదికన ఆపరేషన్ బుడమేరు చేపట్టండి



- గోదావరి-బనకచర్లపై అఖిలపక్షం వేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- జలవనరులశాఖ మంత్రి నిమ్మలతో అఖిలపక్షం భేటీ

## హెచ్చీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో
# వేగం పెంచండి

- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
- మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరలపై సమీక్షలో సీఎం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్చీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్చీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును - మిగతా3లో

# 'అర్నాలా.. శత్రుదేశాలకు వణకు



- విశాఖ కేంద్రంగా భారత నావికాదళంలోకి ప్రవేశం
- యుద్ధ నౌకలు జాతికి అంకితం చేసిన రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్

**(అంకుశం, విశాఖపట్నం, జూన్ 18):**

విశాఖపట్నంలోని నావల్ డాక్యార్డ్‌లో రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సమక్షంలో ఐఎన్ఎస్ అర్నాలాను బుధవారం ప్రారంభించారు. అనంతరం భారత నావికాదళంలోకి ప్రవేశించింది. జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ నిస్సార నీటి క్రాఫ్ట్‌లో మొదటిది.

ఆర్నాలా విశేషాలు ఏమిటంటే..

అత్యాధునిక అ గి ఆయుధాలు మరియు సెన్సార్ సూట్‌తో ప్యాక్ చేయబడిన పదహారు స్వదేశీంగా నిర్మించిన యాంటీ సబ్‌మెరైన్ షాలో వాటర్ క్రాఫ్ట్‌లలో మొదటిది. జాతికి అంకితం శత్రుదేశాల సబ్‌మెరైన్లను తుత్తునియలు చేసే శక్తి, సామర్థ్యాలు దీని సొంతం 11,098 కి.మీ.తీర ప్రాంత రక్షణకు భారత నావికాదళ వ్యూహాత్మక ప్రణాళిక. ఆయుధ సంపత్తిని భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయి నుంచి పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించుకునే స్థాయికి చేరుకుంది. మరో 11వేల కి.మీ.కుపైగా భారత తీర ప్రాంతం శత్రుదుర్భేద్యంగా మారనుంది. ఏకంగా 16 యాంటీ సబ్ మెరైన్ యుద్ధనౌకలు భారత నావికాదళ అమ్ములపొదిలోకి చేరనున్నాయి. ఇందులో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తొలి యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్టస్ ఐఎన్ఎస్ 'అర్నాలా' యుద్ధనౌక. - మిగతా2లో

## నిఘా నీడలో
# విశాఖ..

- 21న యోగా డే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరు
- 10 వేల మంది పోలీసులతో భద్రత
- 1200లకు పైగా సీసీ కెమెరాల ఏర్పాటు
- ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా




**(అంకుశం, విశాఖపట్నం, జూన్ 18):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పోలీసు యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందుకోసం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కార్యక్రమం సందర్భంగా 10 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా - మిగతా2లో

# 'ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి పల్నాడు**

రాష్ట్రంలో ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అనడానికి కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో పర్యటించిన ఆయన.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరావు ఘటనను ప్రస్తావించారు. అంతకు ముందు.. నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని - మిగతా3లో

## మంత్రి నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌ను కలిసిన
# ఎంపీ కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు

**అంకుశం ప్రతినిధి అమరావతి జూన్ 18**

భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబుబుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి...226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, , బైరెడ్డి శబరి పాల్గొన్నారు.





# యుద్ధప్రాతిపదికన ఆపరేషన్ బుడమేరు చేపట్టండి.



**అంకుశం ప్రతినిధిఅమరావతి: జూన్ 18** ముంపు నివారణ శాశ్వత పరిష్కారం కోసం ఆపరేషన్ బుడమేరును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి పరిపాలన ప్రారంభంలో... గతేడాది వచ్చిన బుడమేరు వరదలతో వేలాది మంది ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడంతోపాటు వారి ఆస్తులకు నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి బుడమేరు వరద ముంపు రాకుండా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. విజయవాడ బందరురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును అఖిలపక్షం నేతలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణతోపాటు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగర కార్యదర్శులు దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు బుడమేరు ఆపరేషన్ తక్షణమే చేపట్టాలని కోరారు. గతేడాది బుడమేరు ముంపుతో వచ్చిన అనర్థాలను, ప్రజలకు జరిగిన ఆస్తి నష్టాలను వివరించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో బుడమేరు ఆపరేషన్ కోసం పెద్దఎత్తున నిధులు తీసుకురావాలని, బుడమేరు ముంపు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బుడమేరు ప్రక్షాళనకు పటిష్టమైన చర్యలు తీసుకోకుంటే బుడమేరు ప్రవహించే ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అనంతరం మీడియాతో రామకృష్ణ మాట్లాడుతూ..గతేడాది వచ్చిన బుడమేరు వరదలతో పెద్దఎత్తున ఆస్తినష్టం జరిగిందని, ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు మంచిగా స్పందించడంతో ప్రజలు ఆనందించారన్నారు. అదే సమయంలో బుడమేరు ఆపరేషన్ పేరుతో ప్రక్షాళన చేస్తామని సీఎం చేసిన ప్రకటన ఇంతవరకు నెరవేరకపోవడంతో అఖిలపక్షం తరపున తామంతా ఆందోళనబాట పట్టామన్నారు. ఆపరేషన్ బుడమేరు చేపట్టడం వల్ల దాని ప్రవాహ ప్రాంతాల్కెన ఎన్టీఆర్‌జిల్లాతోపాటు విజయవాడ, కృష్ణా, ఏలూరు జిల్లాలకు విముక్తి కలగుతుందన్నారు. ఆయా జిల్లాల్లో బుడమేరు పరివాహక ప్రాంతాల నుంచి కొల్లేరు వరకు దానిని ప్రక్షాళన చేయాలని సూచించారు. ఆపరేషన్ బుడమేరుకు రూ.8వేల కోట్ల ఖర్చువుతుందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో దాన్ని సమకూరుస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల చెప్పారన్నారు. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మాటలు చెప్పినంత తరహాగా నిధుల విడుదలపై పెద్దగా స్పందించడం లేదని రామకృష్ణ మండిపడ్డారు. అటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం నిధుల కోసమే వేచిస్తున్నారేగానీ, ఇంతవరకు బుడమేరు ఆపరేషన్‌కు చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు ఉందనే ప్రచారానికే పరిమితమయ్యారేగానీ, బుడమేరు ఆపరేషన్‌తోపాటు రాష్ట్రాభివృద్ధికి తగిన నిధులు మాత్రం రావడం లేదని స్పష్టంచేశారు. బుడమేరు ముంపుతో పెద్దఎత్తున ప్రకృతి వైపరీత్యం సంభవిస్తే, ఆశించినంత స్థాయిలో కేంద్రం నుంచి నిధుల్ని విడుదల చేయలేదని, బుడమేరు ప్రక్షాళనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. ఈ సమయంలో డబుల్ ఇంజన్ ఈ సర్కారు ఉండి ఏం లాభమో..?, దానికి వారే సమాధానం చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. ఏడాది తర్వాతనూ తాము బుడమేరుపై అంచనాల దశలో ఉన్నామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. కనీసం ఎనికేపాడు దగ్గర ఉన్న అండర్ టెన్నెల్‌ను ఇంతవరకు వెడల్పు చేయలేకపోయారని, దీని ప్రభావంతో మళ్లీ భారీ వర్షాలు వస్తే..బుడమేరు ముంపు పునరావృతం అయితే..దానికి ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత వరదలతో ప్రజలకు ఎదురైన ఇబ్బందులు, నష్టాలను గుర్తించి..బుడమేరు ఆపరేషన్‌ఖు తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మరోమారు ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల దృష్టికి ఐక్యకార్యాచరణ సమితి తరపున విజ్ఞప్తి చేశామన్నారు.

గోదావరి%-%బనకచర్ల ప్రాజెక్టులపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విస్తృతంగా చర్చ జరుగుతోందని, దీనిపై హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వాలు గతంలోగానీ, ఇప్పుడుగానీ ఏకపక్షంగా పోతున్నారని మండిపడ్డారు. గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం ఆయనే ఎవరికీ చెప్పకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేవారనీ, ఇవాళ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చాకనూ అదే ఏకపక్ష ధోరణి కొనసాగుతోందని, ఎలాంటి మార్పులేదని చెప్పారు. చంద్రబాబునూ ఏకపక్షంగానే నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకే పోవడం సరికాదని, దీంతో ప్రభుత్వం ఎవ్వరితో చర్చిస్తుందని ప్రశ్నించారు. రూ.82 కోట్ల అంచనాలతో గోదావరి%-%బనకచర్ల ప్రాజెక్టును రూపొందించారని, రాబోయే రోజుల్లో అది రూ.2లక్షల కోట్ల వరకు ఖర్చయ్యే ప్రాజెక్టు అని వివరించారు. అంత ఖర్చుతో నిర్మించబోయే ప్రాజెక్టుపై కనీసం అఖిలపక్షం పార్టీలను చంద్రబాబు ప్రభుత్వం పిలిచి వివరాల్ని వెల్లడిరచకపోతే..ఇంతకంటే అప్రజాస్వామికం మరేద్కెనా ఉందా? అని రామకృష్ణ ప్రశ్నించారు. ఇదే విషయంపై తాము మంత్రి నిమ్మల దృష్టికి తీసుకెళ్తే, సీఎం చంద్రబాబుతో మాట్లాడి, అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటుకు కృషి చేస్తామని అఖిలపక్షానికి హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు సానకూలంగా స్పందించి..గోదావరి%-%బనకరచర్లపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బుడమేరు ఆపరేషన్ కోసం అవసరమైన నిధుల కోసం కేంద్రంపై చంద్రబాబు ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, అఖిలపక్షం నేతలు పాల్గొన్నారు.

# ‘ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరించి.. ఆ కుటుంబాన్ని పరామర్శించి.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

‘ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం? మాత్రమే నడుస్తోంది. దారుణమైన పరిస్థితులు ఉన్నాయి అనడానికి ఆంక్షలే నిదర్శనం. తమకు అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు. కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు. ఈ విషయం ఈ ప్రాంతం వారందరికీ తెలుసు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున టీడీపీ, జనసేన నేతల తప్పుడు ఆరోపణలతో నాగమల్లేశ్వరరావును పీఎస్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఘోరంగా అవమానించారు. టీడీపీకి అనుకూల ఫలితలు రావడంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారు. ఊరు విడిచిపోవాలని ఆయన్ని వేధించారు. లేకుంటే రౌడీ షీట్ తెరుస్తామని సీఐ ఏకంగా బెదిరించారు.

జూన్ ఐదో తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును విడిచిపెట్టారు. ఆయన సరాసరి గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రికి ఫోన్ చేసి పోలీసులు బెదిరించిన తీరును నాగమల్లేశ్వరరావు వివరించారు. పోలీసుల తీరుతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యయత్నం చేశారు. తనకొడుకును కాపాడుకునేందుకు వెంకటేశ్వర్లు తీవ్రంగా యత్నించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వాళ్లపై చర్యలు తీసుకోలేదు. వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై చంద్రబాబు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?. నాగమల్లేశ్వరరావుకు భార్యా, కూతురు ఉన్నారు. చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు?. ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే నియోజక వర్గంలో లక్ష్మీనారాయణ అనే పార్టీ కార్యకర్తపైనా పోలీసులు వేధింపులకు పాల్పడ్డారని, అది భరించలేక ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని జగన్ ప్రస్తావించారు.

### కమ్మవాళ్లు మా పార్టీలో ఉంటే నీకేంటి?

పల్నాడు: ఏపీలో కొందరు పోలీసులు కుల ఉన్మాదంతో పనిచేస్తున్నారని.. కమ్మవాళ్లు కేవలం చంద్రబాబుకి ఊడిగం చేయడానికే పుట్టారా? అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక్కడి డీఎస్పీ హనుమంతరావు కుల ఉన్మాది. కమ్మ పుట్టుక ఎందుకు పుట్టావంటూ లక్ష్మీనారాయణ అనే కార్యకర్తను ఆయన అవమానించారు. అది భరించలేక సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సీఎం, ఆయన కుమారుడు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో ఆ వీడియోలో చెప్పాడు. లక్ష్మీనారాయణ ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. చంద్రబాబూ.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?. వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు నాగమల్లేశ్వరరావు, గుత్తా లక్ష్మీనారాయణ.. ఈ ముగ్గురి విషయంలో.. నేను చంద్రబాబును ఒకటే అడుగుతున్నాను. మా పార్టీలో కమ్మ వాళ్లు ఉండొద్దా? మీ పార్టీ కేవలం వారికేనా? అని వైఎస్ జగన్ నిలదీశారు.



### ఏం పాపం చేశారని..

వైఎస్సార్‌సీపీలోని కమ్మ సామాజిక వర్గ నేతలను చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే, వెంటాడి వెంటాడి వేధిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. జైలుకు పంపిస్తున్నారు. ఏం పాపం చేశాడని నాగమల్లేశ్వరరావును పొట్టన పెట్టుకున్నాడు. ఏం పాపం చేశాడని లక్ష్మీనారాయణ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునేలా చేశారు. చంద్రబాబుకి ఊడిగం చేయడానికి సిద్ధంగా లేడనే దేవినేని అవినాష్‌ను వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని వల్లభనేని వంశీని జైల్లో పెట్టి వేధిస్తున్నారు. చంద్రబాబు శాడిజానికి వల్లభనేని వంశీ బాధపడుతున్నాడు.

కొడాలి నాని ఏం పాపం చేశాడని కేసు పెట్టారు. ఏంపాపం చేశాడని.. మా పార్టీ నేత తలశిల రఘురాంపై 3 కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని అబ్బయ్య చౌదరిని వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని దగ్గుబాటి సురేష్ వైజాగ్ ల్యాండ్ క్యాన్సిల్ చేశారు. ఏం పాపం చేశాడని నంబూరు శంక్రరావును వేధిస్తున్నారు. నా పక్కనే అన్నాబత్తుని శివకుమార్. తెనాలి మాజీ ఎమ్మెల్యే ఉన్నాడు. ఆయననూ వేధిస్తున్నారు. ఏం పాపం చేసిందని.. మంగళగిరికి చెందిన రాజ్‌కుమార్-కృష్ణవేణిలను వేధించారు. రాజ్‌కుమార్‌ను మోకాళ్ల మీద రోడ్డు మీద కూర్చోబెట్టారు. మహిళ అని చూడకుండా కృష్ణవేణిని వేధించారు. ఏం పాపం చేశాడని.. ఇంటూరి రవిపై 19 కేసులు పెట్టి వేధించారు. ఏం పాపం చేశాడని.. ఏం పాపం చేశాడని.. బ్రహ్మనాయుడిని వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని.. పోసానిపై 9 కేసులు పెట్టి వేధించారు. చంద్రబాబును ఎవరైనా కమ్మ వారు వ్యతిరేకిస్తే, వీరు ప్రవర్తిస్తున్న తీరు రాక్షసులకన్నా దారుణం.

### సినిమా చూపిస్తాం

వైఎస్సార్‌సీపీ కమ్మ నేతలను వేధించే కుట్రలో ఎల్లో మీడియా మీడియా భాగమైంది. చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఒక ముఠా. రాష్ట్రాన్ని దోచుకోవడం. అదే మీ పని. గజదొంగలుగా దోచుకుంటున్నారు. అందుకే మిమ్మల్ని వ్యతిరేకిస్తున్న వారిని అణిచి వేస్తున్నారు. పోలీసులూ.. చంద్రబాబు పాపంలో భాగం కావొద్దు.ఒక విషయం గుర్తుంచుకొండి. కొందరు పోలీసు అధికారులకు చెబుతున్నాను. చంద్రబాబు ఎల్లకాలం ఉండడు. ఇప్పటికే ఏడాది గడిచింది. నాలుగేళ్ల తర్వాత మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు మీకు సినిమా చూపిస్తాం. ఇప్పుడు తప్పు చేస్తున్న వారందరినీ బోను ఎక్కిస్తాం. చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. అందరూ మోసపోయారు. వెన్నుపోటుకు గురయ్యారు. ప్రతి ఒక్కరూ బాధ పడుతున్నారు. ఇది ఎల్లకాలం సాగదు. ప్రజలు, దేవుడు తప్పకుండా మొట్టికాయలు వేస్తారు” అని వైఎస్ జగన్ రెంటపాళ్ల వేదికగా వ్యాఖ్యలు చేశారు.

## ‘అర్నాలా.. శత్రుదేశాలకు వణకు

-మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్రలోని సుప్రసిద్ధ కోట అర్నాలాకు గుర్తుగా తయారు చేసిన ఈ యుద్ధ నౌక ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని, శత్రుదేశాల లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో విచ్ఛిన్నం చేయగలుగుతుందని నావికాదళ వర్గాలు పేర్కొంటున్నాయి. తీర ప్రాంతాల్లో తక్కువ నీటిలోనూ కలియతిరుగుతూ పహారా కాయడం ద్వారా దేశంలోని వాణిజ్య నౌకాశ్రయాలు, నావికాదళ స్థావరాలను రక్షిస్తుంది. సముద్ర ఉపరితంతో పాటు లోపలి నుంచి కూడా శత్రుదేశాల దాడులను ఎదుర్కొనే లక్ష్యంతో మొత్తం 16 యుద్ధ నౌకలను రూ.12,622 కోట్లతో కేంద్రం నిర్మిస్తోంది. కొచ్చిన్ షిప్‌యార్డులో నిర్మితమైన ఈ అర్నాలాతో పాటు మరో 15 యాంటీ సబ్‌మెరైన్లు వివిధ దశల్లో ఉన్నాయి. %-% సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం 16షాలో వాటర్‌క్రాఫ్టస్ ఇవే..మొత్తం 16 యుద్ధ నౌకల్లో ఎనిమిది అర్నాలా తరగతి శ్రేణికి చెందినవి కాగా, మరో 8 మహే తరగతి శ్రేణికి చెందినవి. అర్నాలా, అంజదిప్, అమిని, అభయ్, ఆగ్రే(2), ఆందోథ్, అక్షయ్.. ఇవి అర్నాలా శ్రేణికి చెందినవి. మహే, మాల్వాన్, మ్యాంగ్రోల్, మాల్పే, ముల్కి, మగ్దాలా, మచిలీపట్నం(2) మహే తరగతి శ్రేణికి చెందిన యుద్ధ నౌకలు. కాగా, మహే యుద్ధనౌకను ఆగస్టులో అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ‘మచిలీపట్నం’ జలాంతార్గమి 2028 జూన్ నాటికి అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన వాటిల్లో కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరికొన్ని సముద్రంలో ట్రయల్ చేస్తున్నారు. మొత్తంగా ఈ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్టస్ అన్నీ నావికాదళంలో చేరితే మన సముద్ర తీరం పూర్తి స్థాయిలో శత్రుదుర్భేద్యంగా మారుతుందనడంలో సందేహం లేదు. ఇవీ అర్నాలా విశేషాలు.. 77.6 మీటర్ల పొడవున్న ఈ స్వదేశీ నౌక 1,490 టన్నుల బరువు కలిగి ఉంటుంది. డీజిల్ ఇంజిన్%-%వాటర్‌జెట్‌తో కూడిన ప్రొపల్షన్ వల్ల ఇది 25 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. దీని ఇంధన సామర్థ్యం 1800 నాటికల్ మైళ్లు. భారతీయ నౌకాదళంలో సేవలందిస్తున్న అభయ్ క్లాస్ ఏఎస్‌డబ్ల్యూ స్థానంలో ఈ ఐఎన్ఎస్ అర్నాలా క్లాస్ యుద్ధ నౌకను భర్తీ చేయనున్నారు. అభయ్ తరగతి నౌకల కంటే వీటి తీరప్రాంత రక్షణ సామర్థ్యం మరింత మెరుగైనదిగా చెబుతున్నారు. ఒక ఆర్‌బీయూ%-%6000 రాకెట్, రెండు తక్కువ బరువు కలిగిన అత్యాధునిక టార్పెడోలను ప్రయోగించే లాంచర్స్‌ను దీనికి ఏర్పాటు చేశారు. ఇందులో ఇంకా..‘ శత్రు జలాంతర్గాములను గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు అత్యాధునిక హల్%-%మౌంటెడ్ సోనార్(హెచ్ఎంఎస్) వ్యవస్థను ఏర్పాుటు చేశాురు. ఈ సాంకేతికత కూడా స్వదేశీ పరిజ్ఞానమే.‘ ప్రధానంగా ఉపరితలం నుంచి శత్రుదేశాల దాడిని ఎదుర్కొనేందుకు వీలుగా దీనికి ఎలక్ట్రో ఆప్టికల్ ఫైర్ కంట్రోల్ సిస్టం(ఈవోఎఫ్‌సీఎస్)తో అనుసంధానించి, 30ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్(ఎన్ఎస్‌జీ)ను ఉపయోగించేందుకు అనువుగా తయారు చేశారు.‘ వీటిని తీర ప్రాంతాల వద్ద కూడా మోహరించి, 370 కిలోమీటర్ల దూరం వరకూ రక్షించుకునే వెసులుబాటు ఉంది.

## నిఘా నీడలో విశాఖ..

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. యోగా డే కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుతో పాటు వీఐపీలు పెద్ద ఎత్తున హాజరవుతున్న దృష్ట్యా భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యోగా డే వేడుకల కోసం ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు వివరించారు. 12 వందలకుపైగా సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. యోగా డే ఏర్పాట్లను కమాండ్ కంట్రోల్ రూం నుంచి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు.

యోగ సాధనతో ఆధ్యాత్మిక ఉత్తేజం %-% ఎంపీ శ్రీభరత్

యోగా కేవలం ఆధ్యాత్మిక జాగృతికి సాధనం మాత్రమే కాదు, మానసిక, శారీరక శక్తిని పెంచే అద్భుత ప్రక్రియ అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. శ్రీ వరాహ నరసింహ స్వామి పుణ్యస్థలంలో బుధవారం ఉదయం జరిగిన ఈ యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని, యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం యోగా పట్ల అవగాహన పెంచడంతో పాటు, ఆధ్యాత్మిక, శారీరక సమతుల్యతను సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్

**అమరావతి:** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుందన్నారు.

**వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లు తేనున్న కేంద్రం**

ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన ‘ఎక్స్’లో చేసిన పోస్టును డిప్యూటీ సీఎం కార్యాలయం రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించింది. (అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.)

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి



**ఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. “రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండి” అని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు.

# పోలీస్ టెక్నికల్ టీంకు ప్రోత్సాహకాలు






**25 మంది పోలీస్ ఐ.టి కోర్ టీం సిబ్బందికి స్మార్ట్ వాచ్ లు అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్**

**జిల్లాలో ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో మంచి విధులు నిర్వర్తించిన టెక్నికల్ సిబ్బంది**


**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 18:** అనంతపురం జిల్లాలో కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో అద్భుతంగా పనిచేసిన ఐటీ కోర్ టీంకు అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ బాబు అభినందించి ప్రోత్సాహకాలు అందజేశారుప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం జిల్లా పోలీసుశాఖ సుమారు 12 ఐ.టి అప్లికేషన్లు అమలు చేస్తోంది. వీటిలో సి.సి.టి.ఎన్.ఎస్, మీ సేవ, స్మార్ట్ పోలీస్, ఐరాడ్ , ఈ చలానా, తదితర అప్లికేషన్లు ముఖ్యమైనవిజిల్లాలో ఈ అప్లికేషన్ల అప్డేషన్ లో జాప్యం లేకుండా రాష్ట్ర స్థాయిలో పోటీ పడే విధంగా మానిటర్ చేయడంలో పోలీస్ టెక్నికల్ టీం ప్రతిభావంతమైన విధులు నిర్వర్తిస్తోంది అని ఎస్పీ జగదీష్ అభినందించారు. అంతేకాకుండా... ఐదు నెలల కిందట స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య (PMT, PET) పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందేలి ఈ ప్రక్రియలో భాగంగా ...అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ తీసుకోవడంతో పాటు ఎత్తు, చాతీ, తదితర ఫిజికల్ మెజర్ మెంట్స్ మరియు ఆతర్వాత 1600 మీటర్లు,100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ప్రతీ ఈవెంట్ వద్ద ఏమాత్రం జాప్యం జరుగకుండా టెక్నికల్ సిబ్బంది అప్ డేషన్ చేస్తూ మంచి పని తీరు కనపరిచారు పని ఎస్పీ జగదీష్ అన్నారు లి జిల్లాలో ఐ.టి.అప్లికేషన్స్ అమలు చేయడంలో ప్రతిభావంతంగా పని చేస్తుండటం...కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో మంచి విధులు నిర్వర్తించడాన్ని జిల్లా ఎస్పీ గారు అభినందిస్తూ టెక్నికల్ సిబ్బందికి స్మార్ట్ వాచ్ లు అందజేశారు

## వైయస్ భారతీని కుమారుని వివాహానికి ఆహ్వానించిన విశ్వేశ్వర్ రెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 18 :**అనంతపురం జిల్లా ఉరవకొండ మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు ప్రణయ్ రెడ్డి వివాహ మహోత్సవ పత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. సతీమణి వైయస్ భారతి రెడ్డి అందజేశారు తాడేపల్లిలోని వైయస్ జగన్ నివాసంలో వైయస్ భారతిని విశ్వేశ్వర్ రెడ్డి కలిశారు ఆగస్టు 14వ తేదీన అనంతపురంలో జరగబోయే మా కుమారుడు ప్రణయ్ రెడ్డి వివాహానికి హాజరు కావాల్సిందిగా వెడ్డింగ్ కార్డు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.. తప్పకుండా వివాహానికి హాజరేతమని వైఎస్ భారతి విశ్వేశ్వర్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల జూన్ 18:** హైదరాబాద్ కు చెందిన శ్రీ శ్రీనివాస అనిద్రుత్ అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ఆయన ప్రతినిధి శ్రీ వై.రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## పేదలకు ఉపయోగపడేలా

# మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు

**మెగా రక్తదాన, కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు**

**పెద్ద ఎత్తున తరలివచ్చిన అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు**





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు వెంకటయ్య పాలెంలోని పేపకాయల బాబ్జి కళ్యాణమండపంలో పండుగల నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీ నాయకులు, అధికారులు, అభిమానులు, ప్రజలు, అత్యధికంగా యువత స్వచ్ఛందంగా తరలివచ్చి తమ అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు చేసుకునేందుకు ఆసక్తి చూపకపోయినా.. కూటమి నాయకులు అభిమానుల కోరిక మేరకు రామచంద్రపురంలో అందుబాటులో ఉన్నారు. తనను విష్ చేసేందుకు పూల గుచ్ఛాలు, ఫ్లెక్సీలు , హోర్డింగులు, బర్త్డే కేకులు వంటివి తీసుకురావద్దని వాటికి వెచ్చించే డబ్బులు పేదలను ఆదుకునేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. మంత్రి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపే నందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. మంత్రి సుభాష్ పుట్టినరోజుని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులను తొలుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించి రక్తదాతలను ప్రోత్సహించారు. రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ప్రమాద బీమా కవర్ అయ్యేలా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలు ఆద్యాంతం పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## కొడాలి నాని అరెస్టు అని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్త అవాస్తవం - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,



**అంకుశం న్యూస్ విజయవాడ జూన్ 18:** మాజీ మంత్రి కొడాలి నాని పై ఉన్న కేసుల నేపథ్యంలో కలకత్తా ఎయిర్పోర్ట్ నందు అరెస్టు చేశారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న వార్తలు అవాస్తవం. అలా ప్రచురితం అవుతున్న వార్తలలో ఏమాత్రం నిజం లేదని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పత్రికాముఖంగా తెలియజేశారు. ఒకవేళ ఆయనను అరెస్టు చేస్తే ఆ సమాచారాన్ని అధికారికంగా తెలియజేస్తాము . అంతేకానీ ఇలాంటి నిరాధారమైన వార్తలను సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినా, పోస్ట్ చేసినా అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు ఎవరినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

## "పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవం - 2025" సందర్బంగా పామాయిల్ మొక్కలు నాటిన రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి,రూడా చైర్మన్ బొడ్డు.





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** పెదపూడి మండలం పెదపూడి లో ఆంధ్రప్రదేశ్,ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవం - 2025 సందర్భంగా పామాయిల్ మొక్కలను నాటిన రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం టిడిపి ఇంచార్జ్,రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,పెదపూడి మండల, పెదపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా సారాయి కేసులోని ముద్దాయిలను త్వరగా అరెస్టు చేయాలి...

**అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషన్ నాగ ముద్దయ్య.**




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 18:** దీర్ఘకాలికంగా సారాయి కేసులోని ముద్దాయిలను త్వరగా అరెస్టు చేయాలని అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ ముదయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయం 2.0 లో భాగంగా బుధవారం నాడు అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు అకస్మాత్తుగా ధర్మవరం ఎక్సైజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ తనిఖీ లో స్టేషన్ లోని పలు రికార్డులను నిసితంగా పరిశీలించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితుల్లోనూ సారాయి కేసులోని ముద్దాయిలను అరెస్టు చేయకుండా ఉండకూడదని, వేగవంతంగా అరెస్టు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే నవోదయం 2.0 లో భాగంగా ధర్మవరం ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో సారాయి రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాడానికి అందరూ కృషి చేయాలి అని సిబ్బంది కి సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, సబ్- ఇన్స్పెక్టర్ చాంద్ బాష , నాగరాజు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న కూతురు దగ్గుబాటి, నల్లమిల్లి, బొడ్డు,పిక్కి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** పెదపూడి మండలం శహపురంలో శహపురం గ్రామ నాయకులు గాంధీ సౌజన్యంతో విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ, అన్న నందమూరి తారకరామారావు తనయురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్,రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,పెదపూడి మండల,శహపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** అనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కష్టాల్లో ఉన్న పలుకుటుంబాలను పరామర్శించారు. మొదటగా అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకట రెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, మహేంద్రవాడ గ్రామానికి చెందిన శ్రీమతి కర్రి లక్ష్మీకాంతం ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, అనపర్తి సావారం గ్రామానికి చెందిన కురుపూడి సత్యనారాయణ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను,ఇదే గ్రామానికి చెందిన గుబ్బల నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, కొప్పవరం గ్రామానికి చెందిన శ్రీమతి కర్రి బావడమ్మ ఇటీవల మరణించారు.వారి కుటుంబ సభ్యులను,బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామానికి చెందిన కొండేపూడి నాగు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను,ఇదే మండలంలో తొస్సిపూడి గ్రామానికి చెందిన మేడపాటి రామచంద్రారెడ్డి భార్య శ్రీమతి నాగలక్ష్మి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను,పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన నల్లమిల్లి గెద్దారెడ్డి ఇటీవల మరణించారు.వారి కుటుంబ సభ్యులను, పరామర్శించిన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వారితో పాటు సత్తి సూరారెడ్డి (ఉప సర్పంచ్), సత్తి ముసలారెడ్డి(9వ వార్డు సభ్యులు), సత్తి వీర్రాఘవరెడ్డి, సత్తి ఈశ్వర్ రెడ్డి, కొవ్వూరి వీర్రాఘవరెడ్డి, వాసంశెట్టి సత్యనారాయణ, పితాని మణికంఠ స్వామి, వాసంశెట్టి కోటేశ్వరరావు,మల్లిడి వీర్రాఘవరెడ్డి (ఉప సర్పంచ్), తాడి వెంకట రామ కృష్ణారెడ్డి (మాజీ సర్పంచ్), కొవ్వూరి అప్పారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, తాడి కృష్ణారెడ్డి, పడాల భగవాన్ రెడ్డి, కర్రి సుబ్బి రెడ్డి,అబ్బులు కాపు, దూళ్ళ జీవన్ కుమార్ (వార్డు సభ్యులు), మాసాపత్తుల వంశీకృష్ణ, కుక్కల శ్రీనివాస్, పల్లి రాజశేఖర్, కొండేపూడి శివ, తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** మండపేట 30వ టీడీపీ నాయకులు వేమగిరి మోషే సతీమణి లక్ష్మీ అకాల మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుంద్రు శ్రీ వర ప్రకాష్ లు లక్ష్మీ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం





- : రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- : పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ
- : జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ.2.29 కోట్ల వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేత
- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 18 :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేసే కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అనంతపురం జిల్లా రైతులపై ఉన్న అభిమానంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, దాదాపు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రైతులకు సంబంధించిన పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్, సౌకర్యాలను అందించలేదన్నారు. రైతులు సంతోషంగా ఉండాలనే ఆలోచనతో, వారి సంక్షేమమే లక్ష్యంగా రాయితీతో 1,070 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందిస్తున్నామన్నారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నల బ్యాంక్ అకౌంట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద 20 వేల రూపాయలను వేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, దానిని ఈ నెలాఖరులోగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 18 గంటల పాటు పనిచేస్తూ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలని, భారతదేశంలో మొదటి స్థానంలో నిలపాలని పని చేస్తున్నారన్నారు.

- ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ కింద రాయితీతో అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై వివిధ వ్యవసాయ పనుల కోసం పనిముట్లను సరఫరా చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ.2.29 కోట్ల రాయితీ నిధులు వినియోగించడం జరిగిందన్నారు. రైతుల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రూ.2.29 కోట్ల మెగా చెక్కును రైతులకు ఎంపీ, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

- ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, ఆగ్రోస్ డిఎం ఓబుళపతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 21న జిల్లా వ్యాప్తంగా
# యోగాంధ్ర విజయవంతం చేయండి..

యోగా చేయండి.. ఆరోగ్యాన్ని పొందండి
ప్రభుత్వ,ఎయిడెడ్, ప్రయివేటు విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరూ యోగాంధ్ర లో భాగస్వామ్యం కావాలి
జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్ 18 :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పక్కా ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహణ, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ( SASA), తల్లికి వందనం అంశాలపై .. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలసి కలెక్టర్ టి.ఎస్. చేతన్.. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందనన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 21న జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్ని హిందూపురం లోని ఎం జి ఎం మైదానం లో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయలన్నారు. ఇందుకు గాను ముందు రోజు అంటే శుక్రవారం యోగా జరిగే ప్రాంతాలను పరిశీలించి..శానిటేషన్, తాగునీరు.. లాంటి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని తెలిపారు. అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖ నుండి వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు అలాగే ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో



యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ( SASA): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ( SASA) కార్యక్రమంలో ఈ శనివారం యోగా థీమ్ తో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంతో పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా విడివిడిగా సంభందిత ఆప్ నందు అప్ లోడ్ విధిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, డ్వామ పీడిలు నరసయ్య, విజయ ప్రసాద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాటి ప్రభుత్వాలు పేదలకు ఉపయోగపడేలా చట్టాలను
# తీసుకొస్తె నేటి ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి-కృష్ణ చైతన్య రెడ్డి

సామాన్యులు చట్టాలు ఉపయోగించుకోలేని పరిస్తితిని తీసుకువచ్చిన రాజకీయాలు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 18:** కార్మికులు, కర్షకులు పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొస్తే వాటిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆరోపించారు, ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా అనపర్తిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు, తొలిత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పీకే విశ్వేశ్వర్ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డిలు పుష్పమాలవేసి నివాళులర్పించారు, అనంతరం దేవీ చౌక్ నుండి మెయిన్ రోడ్, మార్కెట్ జంక్షన్, రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం జరిగిన సభలో కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ ల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు, తమ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ను ప్రవేశ పెట్టడం వల్ల లక్షలాది మంది కార్మిక కుటుంబాలకు లబ్ధి జరిగిందన్నారు, ప్రధాని రాజీవ్ గాంధీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పంచాయతీరాజ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు, కేంద్రంలో బిజెపి పాలనపట్ల ప్రజలు విసిగి చెందిన ఉన్నారని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కృష్ణ చైతన్య రెడ్డి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు, రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కే శ్రీనివాస రావు, బిక్కవోలు పెదపూడి రంగంపేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రి వెంకట సత్య నారాయణ రెడ్డి, పడాల సాయి రెడ్డి, విజయరత్నం, బిక్కవోలు మండల ఉపాధ్యక్షులు తేతలి స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## తల్లికి వందనం! విజయవంతం

చంద్రబాబు కు అభినందనలు!

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశబెట్టిన తల్లికి వందనం కార్యక్రమం విజయవంతం అయిందని ధర్మవరం 15 వ వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ పేర్కొన్నారు. ఈ పథకం వలన పేద పిల్లలు చదువులు బాగా కొనసాగుతాయని ఒక ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఈ పథకం ద్వారా ప్రోత్సాహం ఇవ్వడం విశేషం అని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేసారు



## నారా లోకేష్ తో పాటు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ సానా సతీష్



**అంకుశం ప్రతినిధి అమరావతి జూన్ 18:** కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుబుధవారం మర్యాదపూర్వకంగా కలవటంజరిగింది. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి నారా లోకేష్ కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ నుశాలువాతో సత్కరించి యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డిబైరెడ్డి శబరి పాల్గొన్నారు.

## వైయస్ జగన్ కు తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత లేదు

వైసీపీ అధినేత జగన్ పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్లో విద్యా మిత్ర కిట్లు పంపిణీ





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 18:** తల్లికి, చెల్లికి న్యాయం చేయకుండా బాధపెట్టిన వ్యక్తి తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశారు. పాఠశాల మొత్తం పరిశీలించి.. కొన్ని చోట్ల లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. భోజనం నాణ్యత కూడా పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ చదువుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పాఠశాలలంటే దేవాలయాలు అలాంటి చోట కూడా గత ప్రభుత్వ వైకాపా పాలకులు రాజకీయాలకు తెరలేపారన్నారు. ఎక్కడైనా పిల్లలకు స్వతంత్ర సమరయోధుల గురించి గొప్ప వ్యక్తుల గురించి చెప్పాలి కానీ.. సైకో జగన్ రెడ్డి పిల్లలకి ఇచ్చే స్కూల్ బ్యాగులపై కూడా తన ఫోటోలు వేయించుకున్నారన్నారు. ఈ వ్యవస్థను మార్చలన్న ఉద్దేశ్యంతో సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్ సరఫరా చేస్తోందన్నారు. ఇప్పుడు నాణ్యమైన విద్య కానుక కిట్లు కూడా అందిస్తున్నామని.. పిల్లలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు మేము ముందుంటామని.. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు...

**తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు**

సూపర్ సిక్స్ పథకాల అమలుతో వైసీపీ నేతలు ఏంచేయాలో దిక్కుతోచక నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమకావటంతో విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు మొహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ బిడ్డల్ని బడికి పంపే ప్రతి తల్లి సంతోషంగా ఉందని.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ 15వేల రూపాయల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. అందులో పాఠశాల నిర్వహణకు తీసుకుంటున్న రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అది కూడా కుటుంబంలో ఒక్కరికి మాత్రంమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు, కుటుంబంలో ఎంతమంది ఉన్న తల్లికి వందనం ఇస్తోందన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తోందన్నారు. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రజల్లో ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తోందోనన్న ఆందోళన వైసీపీ నాయకుల్లో కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికీ మీ కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు...

## చేనేత మగ్గం నేత నేసిన మంత్రి సత్య కుమార్

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 18:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మంగళగిరి పర్యటన లో చేనేత మగ్గం సందర్శించి అక్కడి చేనేత మగ్గం పై అందమైన పట్టు చీర నేత నేయడం జరిగిందని ఆయన వెంట వున్న రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ ఈ విషయం తెలియజేసారు. పట్టు చీర నేత గొప్పదనం గురించి మంత్రి అక్కడి చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.కాగా మంత్రి విజయం చేనేత నిలయం అయిన ధర్మవరం నియోజకవర్గం కావడం విశేషం.కాగా ఈ రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తానని మంత్రి సత్య కుమార్ తెలియజేసారు.

